శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం :మాజీ మంత్రి కాకాణి



**వెంకటాచలం జూన్ 30 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజన వర్గంలోని వైయస్సార్ పార్టీ కార్యకర్తకు అండగా నిలుస్తామని ఎవ్వరు అందోళన చెందవలసిన అవపరం లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు.మండల పరిదిలోని వెంకటాచలంలోని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యలయంలో మండలంలోని వైసిపి నాయకులతో సమావేశము ఏర్పాటు చేశారు.అనంతరం కాకాణి మాట్లడుతూ అదికారం పదవులు శాత్వతం కాదుని ఎప్పటికి మీ ప్రేమ అబిమానాలకు దూరం కానున్నారు.అదికారంలోకి ఇచ్చిన టిడిపి ప్రభుత్వం వైయస్సార్ విగ్రహలు,ద్వసం చేయడం,వైయస్సార్ పార్టీకి చెందిన వ్యక్తులు అస్తులపై దాడులు చేయడం దారుణమన్నారు.అదికారం ఉన్నా లేకపోయినా ప్రజలు మద్య ఉండి ప్రజలకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నిలబతా మరన్నారు.ప్రజా జీవితంలో ఉన్నంత వరకు ఎవరు ఆదైర్య పడవద్దు అందరికి అండగా నిలుస్తామన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీకి అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు.ఈకార్యక్రములో ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి ,మండల కన్వీనర్ మోహన్‌నాయడు,వైసిపి ఉపాద్యాక్షులు వెంకటశేషయ్య,ప్రభాకర్‌రెడ్డి,మండలలోని కార్యకర్తలు నాయకలు తదితరులు పాల్గోన్నారు.

## ఐయంఎ హాలులో 260 మంది చేత రక్తదానం చేయించిన డాక్టర్ రామస్వామి



**కావలి, జూన్ 30 ప్రభాతవార్త** కావలి డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో నిపుణులు డాక్టర్ మంచికంటి రామస్వామి నాయకత్వంలో జరిగిన రక్తదాన శిబిరంలో ఆదివారం 260 మంది పాల్గొని రక్తదానం చేశారు. కావలి ముసునూరులోని డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ఐయంఎ హాలులో రక్తదాన శిబిరాన్ని డాక్టర్ రామస్వామి ప్రారంభించారు. ఆయనకు వున్న పరిచయాలతో డాక్టర్స్ డే సందర్భంగా 260 మంది రక్తదానం చేసేలా పాటుపడ్డారు. ఈ రక్తదాన శిబిరంలో దివ్యాంగులు తరలివచ్చి రక్తదానం చేసి డాక్టర్ రామస్వామి ప్రశంసలు అందుకున్నారు. గుప్తదానాల దాతగా పేరుగడించిన ఐయంఎ అడ్వయిజరీ కమిటీ బాధ్యులు డాక్టర్ రామస్వామి నిర్వహించిన రక్తదాన శిబిరంలో 260 మంది రక్తం ఇవ్వడంతో ఆయన అందరి ప్రశంసలు అందుకున్నారు. సహకరించిన తన వైద్యశాల సిబ్బందికి, రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## మాట తప్పని చంద్రబాబు



**నెల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త - వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం నేడు పింఛన్లను పంపిణీ చేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వక్కాణించాడు. ఆదివారం నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీకి శ్రీధర్ రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు 7 వేల రూపాయిల పెన్షన్ ఎలా ఇస్తారు. సాధ్యం కాదు అన్నారుగా? వైసిపి నాయకుల్లారా కళ్ళు ఉంటే నేడు చూడాలన్నారు. గత వైసిపి పార్టీ, గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అన్ని రకాలుగా దివాళా తీసింది. రాష్ట్రాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థికంగా తీవ్ర సంక్షోభంలో వెనక్కి నెట్టినా ఎన్నికల వేళ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. జగన్ ఆంధ్ర రాష్ట్రాన్ని దివాళాతీయిస్తే, ఒక సమర్ధుడు, రాజనీతిజ్ఞుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నారని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నందిమండలం భాను శ్రీ నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విబిఆర్‌ని ఘనంగా సన్మానించిన టిడిపి నేతలు



**నెల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త - వైద్యం** నగరంలోని 9వ డివిజన్‌కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ ంరెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో కలిసిన డివిజన్ నాయకులు తెలుగుదేశం పార్టీ అద్భుత విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ గెలుపులో కీలక పాత్ర పోషించిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సేవలను ప్రశంసించారు.

## ప్రగతి చారిటీస్‌కి రూ. 3 లక్షలు అందించిన విపిఆర్



**నెల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త - వైద్యం** నగరంలోని అయ్యప్ప గుడి సమీపాన ఉడ్ హౌస్ కాంప్లెక్స్‌లో ఉన్న ప్రగతి ఛారిటీస్ సంస్థకు రూ. 3 లక్షలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిలో విరాళాన్ని అందజేశారు. ఆదివారం ఛారిటీస్ ఇన్చార్జి సుభాష్ పలువురు చిన్నారులతో కలిసి నెల్లూరులోని విపిఆర్ నివాసంలో ఈ చెక్కును అందుకున్నారు. అనంతరం సుభాష్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఏటా ప్రగతి ఛారిటీస్ నిర్వాహణకు 3 లక్షల రూపాయిలు అందిస్తున్నారని చెప్పారు. 2012 నుంచి ఏటా ఈ విరాళం అందిస్తూ ఆదుకుంటున్నారని వివరించారు. ప్రగతి ఛారిటీస్ ద్వారా మూగ, చెముడు చిన్నారులకు చదువు అందిస్తున్నామన్నారు. అలాగే మెంటల్లీ డిజేబుల్స్ వివరించారు. అలాంటి చిన్నారులున్న ప్రగతి ఛారిటీస్‌కు విపిఆర్ దంపతుల ఔదార్యం మరువలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు వేమిరెడ్డి దంపతులకు గులాబీ పూలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ఎంపి ,ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్లు పంపిణి



**బుచ్చి జూన్ 30 ప్రభాతవార్త** నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతులు మీదుగా ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపీణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల నాయకులు బత్తల హరికృష్ణా తెలిపారు. ఉదయం 8.30 నిమి షాలకు ఖాజానగర్, 9 గంటలకు ఆర్‌ఆర్ నగర్‌లో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంఫిణి చేయడం జరుగుతుందని మండ లంలోని నాయకు లు, కార్యకర్తలు పాల్గోనాలని ఆయన పిలుపు నిచ్చారు.

# నేడు రాష్ట్రమంతా పింఛన్ల పండుగ

### జిల్లాలో 3,13,757 మంది లబ్దిదారులకు రూ.214.50 కోట్లు పంపిణీ

### రాష్ట్రాన్ని గాడిలో పెట్టే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉంది: మంత్రి నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 30,ప్రభాతవార్త:** రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయినప్పటికి ప్రజలకి ఇచ్చిన మాట తప్పకుండా నెరవేస్తున్న ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ది శాఖామంత్రి డాక్టర్ పొంగూరునారాయణ ప్రశంసించారు. ఫించన్ల పంపిణీపై నెల్లూరు కార్పొరేషన్లో అధికారులతో తొలిసారిగా ఏర్పాటు చేసిన సమీక్షలో మంత్రి నారాయణతో పాటు ఎంపీ వేమిరెడ్డి,ఎమ్మెల్యే కోటంరెడ్డి,డిప్యూటి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 3 వేలు ఇస్తున్న పింఛన్లు రూ.4 వేలరూపాయలు,అలాగే దివ్యాంగులకు 3వేల నుంచి 6 వేలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.జిల్లాలో 3,13,757 మంది లబ్దిదారులకు రూ.214.50 కోట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.సీఎం అయిన తరువాత దానిపైనే మొదటి సంతకం చేశారని ,కేబినెట్‌లో కూడా దీనిని ఆమోదించా రన్నారు.దానిని జైలై 1వ తేదీన లబ్ధిదారులందరికి ఫించన్లుఇవ్వాలని ఆదేశించారన్నారు.రాష్ట్రంలో 65లక్షల మంది లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఇందుకు సంబంధించి అన్నీ జిల్లాల్లో ఏర్పాట్లకు అధికారులు పూర్తి చేశారన్నారు .నెల్లూరు జిల్లాలో కూడా పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు చేశారని చెప్పారు.పింఛన్ల కోసం సుమారు 8,500 మంది ఉద్యోగుల్ని నియమించారన్నారు.ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పింఛన్లను వాలంటీర్లు పంపిణీ చేయ కూడదని ఆదేశిస్తే దానిని కూడా టీడీపీ చేయించిందని ఆరోపించారని తెలలిపారు.ఫించన్లు పంపిణీ చేసేందుకు సచివాలయంలో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని వారి చేత ఇప్పించమని తెలియజేశామ న్నారు.దానిని వైసీపీ ప్రభుత్వం పీటించకపోవడం ఎంతో మంది అబ్దిదారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం సచివాలయం ఎంప్లాయిస్,మిగితా ఉద్యోగులు అందరూ కలిసి ఒకే రోజు ఫించన్లు పూర్తి చేయాలని,కానీ పక్షంలో రెండో రోజు లోపే పూర్తి చేయాలన్నారు.అందుకు అధికా రులందరూ చక్కగా ఏర్పాట్లు పూర్తి చేశారని వివరించారు.ఈ సందర్భంగా అధికారులందరిని ఆయన అభినందించారు. ఇచ్చిన మాట ప్రకారం అవ్వతాతలు,దివ్యాంగుల అబ్దిదారులందరికి పింఛన్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఇందుకు రాష్ట్ర ప్రజలందరి తరుపున సీఎం చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు .2019లో నేను మంత్రిగా ఉన్నప్పుడు రూ.5300 కోట్లతో కొన్ని ప్రాజెక్టులను తీసుకువచ్చామని,కానీ గత ఐదేళ్ళుగా వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టులన్నీ పక్కన పెట్టేసిందని చెప్పారు.అవన్నీ పూర్తి అయ్యి వుంటే రాష్ట్రం ఎంతో అభివృద్ది చెంది ఉండేదని గుర్తు చేశారు.ఆంధ్రరాష్ట్రంలో ఆర్ధిక పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు.రాష్ట్రాభివృద్ది జరగాలంటే ముఖ్యంగా ఆదాయం పెరగాలని.పరిశ్రమలు రావాలని,రియల్ ఎట్టేట్ పెరగాలని,ఇలాంటి ఆలోచన్లి జగన్ చేయలేదన్నారు.అనంతరం ఎంపీ, రూరల్ ఎమ్మెల్యేలు కూడా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తోపాటు కార్పొరేషన్ అధికారులు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మాఫియాల ఆటకట్టించేందుకు కలిసి పయనిద్దాం !!

### ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూముల్ని రక్షించుకుందాం !

### మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి ఎమ్మెల్యే కావ్య పిలుపు



**కావలి, జూన్ 30 ప్రభాతవార్త** కావలిలో ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూముల్ని కాపాడుకుందామని, కావలి అభివృద్ధికి పాటుపడదామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) పిలుపునిచ్చారు. ఆదివారం కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కావ్య పాల్గొని మాట్లాడారు. ఆక్రమిత భూములు ఎవరి ఆధీనంలో వున్నా స్వాధీనం చేసుకునేందుకు తాను ముందుండి సహకరిస్తానని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పడం మంచి పరిణామమన్నారు.ఆయన మాటలను స్వాగతిస్తున్నానన్నారు. కావలి ఎమ్మెల్యేగా ప్రతాప్‌రెడ్డి రెండు సార్లు పనిచేశారన్నారు. రాజకీయాలలో నాకన్నా ఆయన సీనియర్ ఎమ్మెల్యే అని తెలిపారు. మన మధ్య బేధాలు అక్కర లేదని తెలిపారు. అక్రమ లేఅవుట్లు ఎవరివైనా ఒక్కటేనన్నారు. కాలువలు, కుంటలు, స్మశాన వాటికలు, ప్రభుత్వ భూములు ఎవరి ఆధీనంలో వున్నా సరే ప్రభుత్వానికి స్వాధీనం చేద్దామని కావ్య సవాల్ విసిరారు. నుడా, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ తదితర అధికార యంత్రాంగాన్ని వెంట పెట్టుకుని వెళుదామని అక్రమార్కుల పనిపడదామన్నారు. భూ ఆక్రమణలను వెలికితీసేందుకు, మాఫియాల ఆటకట్టించేందుకు ఇద్దరం కలిసిపయనిద్దామన్నారు. నేను రెడీగా వున్నానన్నారు. మీ ఇంటికి రమ్మన్నా వస్తా, మా ఇంటికి వస్తానన్నా సరేనని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి తెలిపారు. కావలికి మంచి జరగాలన్నారు. దోపిడీకి గురైన సొమ్ము రాబట్టాలన్నారు. ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో ఇది జరిగితే మరి మంచిదన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలన్నారు. తమ పాలనలో రాజకీయ కక్షలకు తావు వుండదన్నారు. ఒక్క ప్రజాసేవ యావ తప్ప మరేది లేదన్నారు. కావలి నియోజకవర్గంలోని 2 లక్షల 40 వేల మంది ఓటర్లు అందరు సమానమేనని తెలిపారు. వారిలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కూడా ఒకరన్నారు. కావలిని సుందర పట్టణంగా, పర్యాటక ప్రాంతంగా, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. యువతకు ఉపాధి కల్పించడం,రైతులకు రెండు పంటలు పండించేందుకు సాగునీరు అందించడం ధ్యేయమన్నారు. కావలి ప్రశాంత వాతావరణంలో పయనించేలా పాటుపడతానన్నారు. గంజాయి, ఫెరాయిన్ తదితర సంఘ విద్రోహ శక్తుల ఆటకట్టించి యువతను రక్షించడమే తన ముందున్న కర్తవ్యమన్నారు. మాఫియాల ముసుగులు తొలగించి అభివృద్ధికి పాటుపడతానని ప్రతాప్‌రెడ్డి చెబుతుంటే అంతకంటే ఏమి కావాలన్నారు. అక్రమాల భరతం పడదామంటూ చారిత్రాత్మక నిర్ణయంతో ముందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఆయనలో ఇంత మంచి మార్పు రావడం శుభపరిణామమేనన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, లీగల్ సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరిలు పాల్గొన్నారు.

## పొగాకు సాగు రైతుల సమస్యలు పరిష్కరించాలి




**వింజమూరు, జూన్ 30, ప్రభాతవార్త** రాష్ట్రంలో పొగాకు సాగు చేస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘ సభ్యులు గాలి నరసప్పనాయుడు, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరిలను హైదరాబాద్‌లోని నవోటా హోటల్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు పొగాకు పంట అమ్మకాల మీద జీరో శాతం అపరాధ రుసుం మంజూరు చేయమని, బ్యారెన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ ప్రతి సంవత్సరం కాకుండా మూడు సంవత్సరాలకు రెన్యువల్ చేసుకునే విధంగా అనుమతి ఇవ్వాలని, బ్యారన్ కోటాను 50 క్వింటాళ్లకు పెంచమని, ఎస్‌ఓపీకి సబ్సిడీ అందించాలని, లూజ్ లీఫ్ బ్యారెన్‌కు రెండు లైసెన్స్‌లకు బదులు ఒక లైసెన్స్‌ను పరిగణలోకి తీసుకోవాలని, అలాగే పొగాకు పంటకు క్రాఫ్ ఇన్సూరెన్స్ అందించాలని, బ్యారెన్‌లకు సోలార్ కరెంట్‌ను సబ్సిడీతో అందించి బైక్ షెడ్డులకు సబ్సిడీ పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్, భారత పొగాకు బోర్డు చైర్మన్ సీహెచ్ యశ్వంత్, పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు, పొగాకు బోర్డు అధికారులు, సీటీఆర్ డైరక్టర్ ఎం.శేషుమాధవన్, మరియు వ్యాపార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయ ముఠా అరెస్టు

### 8430 కిలోల గంజాయి పట్టివేత



**నెల్లూరు క్రైం, జూన్ 30, ప్రభాతవార్త** వైజాగ్ ప్రాంతం నుండి గంజాయి తీసుకువచ్చి నెల్లూరులో విక్రయాలు జరుగుతున్న ఒడిశాకు చెందిన ముగ్గురు సభ్యుల ముఠాను నెల్లూరు సెబ్ పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నఉండి 8430 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య ఆదివారం సాయంత్రం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు ఒడిస్సాకు చెందిన రంజిత్ నాయక్, రవి నాయక్, బుద్ద నాయక్‌లు స్థానిక నారాయణ రెడ్డి పేట సమీపంలోని ఒక రైస్ మిల్లులో పనిచేస్తున్నారు. స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులకు గంజాయి తీసుకోవడం వ్యసనంగా ఉండడాన్ని గమనించి వైజాగ్ సమీప ప్రాంతాల నుండి గంజాయి కొనుగోలు చేసుకొచ్చి ఇక్కడ విక్రయాలు జరపడం అలవాటుగా చేసుకున్నారు. దీనిపై నిఘా ఉంచిన నెల్లూరు సెబ్ అధికారులు స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ బాబు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రోజులో నూరు శాతం పింఛన్లు పంపిణీ చేయాలి

**నెల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త - వైద్యం** పింఛన్ల పంపిణీని ఒక్క రోజులోపే నూరు శాతం పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నగరంఓని గోమతి నగర్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదివారం సాయంత్రం కూటమి ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్ల పరిధిలో ఉన్న పించన్ లబ్ధిఆరులకు జూలై 1వ తేది ఉదయం 6 గంటలకే వారివారి ఇళ్ల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం పెంచి ఇస్తున్న పెన్షన్ నగదును అందజేసేందుకు చేపట్టాల్సిన చర్యల పై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా డివిజన్ల నేతలకు మంత్రి నారాయణ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. లబ్ధిదారులెవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆయా డివిజన్ల ముఖ్య నేతలు దగ్గరుండి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు హామీల పై మొదటి సంతకం చేయడం ఓ సరికొత్త చరిత్ర అని కొనియాడారు.

అందులో ఒకటైన పింఛన్ పెంపుదల కాగా రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిన తరువాత ఇచ్చిన మాటకు కట్టుబడి 7 వేల రూపాయిలు పింఛన్ ఇవ్వడం జరుగుతఉందని తెలిపారు. ఈ మేరకు సచివాలయ సిబ్బందితో కలిసి నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్ల ముఖ్య నేతలు పింఛన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెంచిన పించన్ నగదును పంపిణీ చేయాలని ఆదేశించారు. ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టి సాయంత్రం లోపల 100 శాతం పూర్తి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు పెంచిన ఫించన్లపై వివరించాలన్నారు.

3 వేల నుంచి 4 వేల రూపాయిలు పింఛన్‌ను గత మూడు నెలల బకాయిలతో కలిసి మొత్తం 7 వేల రూపాయిలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు అన్నదమ్ములకు భరోసాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుస్తారని భరోసా ఇచ్చారు. కూటమి ముఖ్య నేతలందరు సచివాలయ సిబ్బందితో కలిసి ఓ పండుగ వాతావరణంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి కోటం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,నారాయణ విద్యా సంస్థల జీఎం విజయభాస్కర్ ంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**బిట్రగుంట, జూన్ 30 ప్రభాతవార్త :** బోగోలు మండలం కోవూరుపల్లి, కడనూతల, కప్పరాళ్ళతిప్ప గ్రామాలలో ఆదివారం త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత గురించి ప్రచారం నిర్వహించారు. ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరస్వామి రచించిన జీవాత్మ, ఆత్మ, పరమాత్మ గురించి శాస్త్ర బద్ధంతో కూడిన గ్రంథాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక జిల్లా కమిటీ అధ్యక్షులు సురమౌళి, సభ్యులు శేఖర్, శ్రీదేవి, విజయమ్మ, సునీల్, శేషారత్నమ్మ, నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు



**ఉలవపాడు, జూన్ 30, ప్రభాతవార్త :** ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, వివిధ పుస్తకాలు చదివించి అనంతరం విద్యార్థులకు క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధపాలకుడు మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి 111వ మన్‌కీ బాత్‌ను వీక్షించిన బిజెపి నేతలు



**కావలి, జూన్ 30 ప్రభాతవార్త :** బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రామమూర్తిపేట శక్తికేంద్ర ప్రముఖ్, బిజెపి కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం స్వగృహంలో ఆదివారం ప్రధానమంత్రి 111వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కన్వీనర్ సి.వి.సి.సత్యం, ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, బిజెపి నేతలు కోడూరు మురళికృష్ణ, ముంగమూరు వెంకటరెడ్డి, మాధవరావు యాదవ్, దేవాళ్ల రాకేష్, దాసరి లోకేష్, తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన ఈ మన్‌కీ బాత్ కార్యక్రమంలో కొత్త ప్రచారాన్ని చేపట్టారన్నారు.పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో కొత్త ప్రచారం చేపట్టారన్నారు. అమ్మపేరుతో తానూ ఒక మొక్కను నాటానని మీరు కూడా తల్లి పేరుతో ఒక మొక్కను నాటండని ప్రధాని పిలుపునిచ్చారన్నారు.

## నేటి పింఛన్ పంపిణీలో నాయకులందరూ పాల్గొనాలి



**పొదలకూరు, జూన్ 30, ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛను నేటి నుంచి పంపిణీ చేస్తున్న క్రమంలో ఆయా గ్రామాల నాయకులు, సచివాలయ పరిధిలో ఉండే ప్రతి ఒక్క నాయకుడు విధిగా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశించారని మండల టిడిపి అధ్యక్షులు తలచిరు మస్తాన్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వంలో కొత్తగా పెరిగిన పింఛన్లు పేదల ఇళ్లలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని, మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్, బూత్, ఇన్చార్జిలు, అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసే ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు.

## పింఛన్ల పంపిణీ నేడు

**కోవూరు, జూన్ 30 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ, పడుగుపాడు పంచాయతీకి సంబంధించిన నేతాజీ నగర్ ప్రాంతాల్లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో , 10 గంటలకు నేతాజీ నగర్ ప్రాంతంలో ఈ పింఛన్ల కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## పండుగ వాతావరణంలో పింఛన్ పంపిణీ జరగాలి

**వింజమూరు, జూన్ 30, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని లబ్దిదారుల గడప వద్దనే అందించి పండుగ వాతావరణంలో పంపిణీ కార్యక్రమాన్ని జరపాలని వింజమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంగటి రఘునాధరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఐదు హామీలపై మొదటి సంతకం చేశారని అన్నారు. వాటిలో మొట్టమొదటిగా పింఛన్ పెంపు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.7వేల పింఛన్‌ను సోమవారం లబ్దిదారుని ఇంటి వద్దకే ఆరు గంటలకే అందించడం జరుగుతుందన్నారు. మండలంలో గుండెమడకల గ్రామంలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిధిగా హాజరవుతారని అన్నారు. అలాగే మండలంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు వింజమూరు మండలంలో పంపిణీ చేసే పింఛన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పెన్షన్ల పండుగను విజయవంతం చేయండి



**ఉదయగిరి,జూన్30,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరి పరిధిలో సోమవారం 1వ తేదీ నుండి పెన్షన్ల పండుగ జరుగుతుందని ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఉదయగిరిలోని ఎస్సీ కాలనీలో సోమవారం మధ్యాహ్నం నుండి పెన్షన్ల పండుగ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.ఉదయగిరి మండలంలోని 17పంచాయతీలకు సంబంధించిన కార్యకర్తలు ,అభిమానులు, నాయకులు ప్ర ఒక్కరూ ఈ కార్యక్రమంలో ప్రతి పంచాయతీలో పెన్షన్ల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను 7000 రూపాయలు పంపకం చేయడం జరుగుతుందని,ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక సీఎం చంద్రబాబునాయుడు అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.కావున టిడిపి పార్టీ కార్యకర్తలు, అభిమానులు,శాసనసభ్యులు కాకర్ల సురేష్ నిర్వహించే ఈ కార్యక్రమానికి కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల ఉత్సవాలు



**వరికుంటపాడు, జూన్ 30, ప్రభాత వార్త :** మండలంలోని విరువూరు గ్రామంలోని మారుతి నగర్ లో ఉన్న శ్రీ కొదండరామ స్వామి ఆలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. ఉదయం నుండి వేద మంత్రోచ్చరనల మధ్య సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ స్వాములకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.మూల విరాట్ విగ్రహాలను ప్రత్యేకం గా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల గోత్ర నామాలతో పూజారులు పూజలు నిర్వహించి,స్వామి వారికి ప్రసాదాలు సమర్పించారు.అనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి రాత్రికి మేళా తాళాల నడుమ,టపాసుల మోత నడుమ ఘనంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు.మధ్యాహ్నం భక్తులకు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలు,ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు.

**నేడు కళ్యాణ మహోత్సవం :** శ్రీ కొదండరామ స్వామి అలయంలో జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా సోమవారం సీతారాముల కు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.వేద మంత్రోచ్చరణల నడుమ,మేళతాలాల చప్పుల మధ్య అత్యంత వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించేందుకు నిర్వహాకులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నధాన కార్యక్రమ ముతో పాటు, గ్రామోత్స వం జరుగునని కాబట్టి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని శ్రీ కొదండరామ స్వామి ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ప్రగతి చారిటబుల్ ట్రస్టుకు నిత్యవసర సరుకులు సరఫరా



**నెల్లూరు టౌన్, జూన్ 30, ప్రభాతవార్త :** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ ఆధ్వర్యంలో ప్రగతి చారిటబుల్ ట్రస్టుకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ ఉల్లిపాయల శంకరయ్య తెలిపారు. ప్రగతి చారిటబుల్ ట్రస్టులో ఆశ్రయం పొందుతున్న వికలాంగుల విద్యార్థులకు వస్త్రాం ఉల్లిపాయలు, ఇడ్లీ రవ్వ, పెసర పప్పు, ఉప్మా రవ్వ, చక్కెర, టూత్ పేస్టులు, బ్రష్లు, సబ్బు లు, బట్టలు, సబ్బులు, బిస్కెట్ ప్యాకెట్లు, అరటి పళ్ళు తదితర వాటిని సేవా కమిటీ సభ్యులు ప్రగతి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులకు ఆదివారం అందించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ సేవా కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగానే ప్రగతి చారిటబుల్ ట్రస్టులోని దివ్యాంగ విద్యార్థుల కోసం నిత్యవసర సరుకులను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం యువజన సంఘం అధ్యక్షులు వి.లీలా కృష్ణ యాదవ్, ఎస్.మాధవ రాజు, పి.ప్రభాకర్ రాజు, విజయ్ కుమార్, ఏ.ముళి, కే.వెం గబాబు, ఆర్.మనోహార్, కే.రవి, వై.అంకయ్య, షేక్ భాషా, ప్రగతి చారిటుబల్ ట్రస్టు వ్యవస్థాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ లబ్ధిదారులను ఆదుకోవాలి



**నెల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త - వైద్యం :** ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో గతంలో నిర్మించిన నెలకు ఇవ్వాల్సిన గృహాలను అందించకుండా జగన్ మోసం చేశాడని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని జిల్లా కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాటి తెలుగుదేశం పార్టీ హయాంలో 2014 - 19 సంవత్సరాల మధ్య ఎన్టీఆర్ గృహ నిర్మాణం క్రింద పెద్ద ఎత్తున పేదలకు గృహాలు మంజూరు చేయడం జరిగింది. ఈ పథకం క్రింద గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు 2019 ఫిబ్రవరి వరకు నాటి ప్రభుత్వం బిల్లులు చెల్లించింది. ఎన్నికలు కోడ్ రావడం కారణంగా మిగిలిన బిల్లులు చెల్లించింది. ఎన్నికలు కోడ్ రావడం కారణంగా మిగిలిన బిల్లులు చెల్లించలేకపోయింది. తెలుగుదేశం ప్రభుత్వం 2019లో అధికారం కోల్పోయే నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కలిపి దాదాపు 1350 కోట్లు హౌసింగ్ బిల్లులు చెల్లించవల్సి ఉన్నది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం టిడిపి హయాంలో గహాలు మంజూరు అయిన వారంత తెలుగుదేశం పార్టీ వారనే ఉద్దేశంతో, గత ఐదు సంవత్సరాలుగా వారికి ఒక్క రూపాయి కూడా బిల్లులు చెల్లించలేదు. బిల్లులు రావాల్సిన వారందరూ పేదవారు. వారికి రావాల్సిన బకాయిలు రాక చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీరిపై ప్రత్యేక శ్రద్ధ చూపి, వారికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీలలో భూసేకరణ నఉండి, లేవలింగ్, గృహ నిర్మాణాల వరకు పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తెలిపారు. వైసిపి నాయకులు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి లబ్ధిదారులు ఒక్కరి నఉండి 20 వేల నుండి 30 వేలు వసూలు చేసి, ఇల్లు కట్టకుండానే స్టీలు, సిమెంట్ తీసుకొని వదిలేశారు. లబ్ధిదారులు అకౌంట్‌లో పడిన డబ్బులు కూడా వారే తీసుకొని ఇళ్లు కట్టలేదు. వారికి తిరిగి డబ్బులు ఇవ్వలేదని ఆరోపించారు. గృహ నిర్మాణ శాఖలో వైసిపి ప్రభుత్వం హయాంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయి. అందువల్ల ప్రభుత్వం జగనన్న కాలనీల పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులు పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన అన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి



**వింజమూరు, జూన్ 30, ప్రభాతవార్త :** యావత్ దేశం గర్వించదగ్గ విధంగా ఈనెల 7వ తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ కవాతును ప్రతి మండలంలో నిర్వహించాలని మహజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బి విశ్రాంతి భవనంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జీ గోచిపాతల ఆనందరావు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ కవాతును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు యావత్తు తెలుగు రాష్ట్రాల్లో ఈకార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరారు. ఉదయగిరి నియోజకవర్గంలోని మాదిగలు ఈ కవాతులో పాల్గొని జయప్రదం చే యాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ జిల్లా అధ్యక్షురాలు మందా సుజాత, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెల తిరుమలేష, ఎంఎస్పీ నాయకులు మాతంగి పెద్ద పెంచలయ్య, వెంగళరా వు, బి.నాగరాజు, సీహెచ్ రాకేష్, కే.రాఘవేంద్ర, కే.కిరణ్, జి.వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పింఛన్ల పండుగ

**మనుబోలు, జూన్ 30, ప్రభాతవార్త :** మనుబోలు మండలంలో జూలై 1 ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మూడు నెలల అరియర్స్ వెయ్యి రూపాయలు పెంచి మొత్తం రూ.7వేలను జూలై 1న సోమవారం పెన్షన్ దారులకు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా మనుబోలు మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారుల సమక్షంలో పెన్షన్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమవారం వీరంపల్లి గ్రామంలో పంపిణీ చేస్తారని ఆ పార్టీ నాయకులు తెలిపారు.

## కనకదుర్గమ్మకు పొంగళ్లు

**మనుబోలు, జూన్ 30, ప్రభాతవార్త :** మనుబోలు పంచాయతీ యాచవరం గ్రామంలో ఆదివారం కనకదుర్గమ్మకు పొంగళ్లు పెట్టుకున్నారు. ప్రతి మూడేళ్లకు ఒక సారి యాచవరం గ్రామంలో కనకదుర్గమ్మకు పొంగళ్లు పెట్టుకోవడం అనాధిగా ఆచారంగా వస్తుంది. ఈ ప్రయత్నంలో ఆదివారం ఉదయం ఆ గ్రామంలోని అన్ని కుటుంబాల వారు దగ్గర్లో ఉన్న పొలాలకు వెళ్తారు. పొలాల్లో ఉన్న కనకదుర్గమ్మకు చెందిన రచ్చబండ వద్ద పొంగళ్లు పెట్టుకుంటారు. పొలాలంతా షామియానాలు వేసి, కోళ్ళను, పొటేళ్లను కోసి కుటుంబ సభ్యులంతా అమ్మవారికి మొక్కులు చెల్లిస్తారు. తిరిగి సాయంత్రం 6గంటలకు అక్కడి నుంచి బుట్టల్లో అమ్మవారి ప్రసాదాలను ఆంజనేయస్వామి గుడివద్దకు తీసుకొస్తారు. మహిళలు ఈ బుట్టల్లో తీసుకొచ్చే పొంగళ్ల బోనాలను. నిరాడంబరంగా జరిగే ఈ పొంగళ్ల ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకోవడం ఎంతో విశేషం.

## అసోసియేషన్ అధ్యక్షులుగా కె. గోవర్ధన్‌రెడ్డి



**కోవూరు, జూన్ 30 ప్రభాతవార్త :** నెల్లూరు ఉమ్మడి తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ సహకార సొసైటీ ఉద్యోగుల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పడుగుపాడు సహకార సొసైటీ సీఈవో కె. గోవర్ధన్‌రెడ్డిని ఆదివారం జరిగిన అసోసియేషన్ నూతన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా వెంకటగిరి బ్రాంచ్‌కు చెందిన సీఈవో ఏ.శ్రీనివాసులును, సహాయ ప్రధాన కార్యదర్శిగా ఆల్తూరుపాడు సొసైటీ సీఈవో జి.వెంకటేశ్వర్లును, జిల్లా కార్యదర్శిగా లాలాపేట సొసైటీ సీఈవో ఎన్. ప్రతాప్‌ను, బ్రాంచ్ డైరెక్టర్లుగా వెంకటగిరి సొసైటీ సీఈవో ఎం. సిద్దేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువా, పుష్పగుచ్చంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అసోసియేషన్ అధ్యక్షుడు కె. గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఆయనను పలువురు శాలువా, పుష్పగుచ్చంతో ప్రత్యేకంగా అభినందించారు.

## గడ్డివాముల బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి రూరల్, జూన్ 30 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తాళ్ళపా ళెం పంచాయతీ జువ్విగుంట పాళెంలో శనివారం అర్ధరాత్రి మూడు గడ్డివాములు అగ్నికి ఆహుత య్యాయి. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం ఆ గ్రామానికి వెళ్లి అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదం ఏవిధంగా జరిగిందో బాధితులను అడిగి తెలుసుకున్నారు. పశువుల మేత అగ్నికి ఆహుతి కావడం బాధాకరమని ఎమ్మెల్యే కావ్య తెలిపారు. గడ్డివాముల యజమానులు నారి సుందరరావు, నారి రమేష్, నారి కోటేశ్వరరావులకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం అందజేసి అండగా వుంటానని తెలిపారు. మండల టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడిపిఎస్ కార్యాలయం ప్రారంభం



**కలువాయి జూన్ 30 ప్రభాతవార్త :** అంబేద్కర్ ధర్మ పోరాట సమితి మండల శాఖ కార్యాలయంను మండల కేంద్రమైన కలువాయిలో ఆదివారం ఏడిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిజమాల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వాహకులు సిహెచ్ రమణయ్య,వెంకటయ్య, తిరుపతి జిల్లా అధ్య క్షులు గోపాల్ చేతుల మీదుగా ప్రారంభించా రు.ఈకార్యక్రమానికి నెల్లూరు నగర అధ్యక్షులు వెంకటరమణ, కలువాయి మండల శాఖ నాయకులు గొల్లపల్లి నరసయ్య,పరుశరాం, అదే విధంగా ఏడిపిఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో పేద ప్రజల సమస్యల పట్ల అవగాహన కలిగి సమస్యలు పరిష్కారానికి కార్యాలయం ఎంతగానో ఉపాయోగపడుతుందని అంబేద్కర్ మార్గంలో నడిచి రాజ్యాంగంప్రకారం తమ హక్కులు సాధించుకోవడానికి ఒక వేదికగా అంబేద్కర్ పోరాట సమితి కార్యాలయం వేదిక అవుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు.

## దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మోగా వైద్య శిబిరం



**నెల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త– విద్య :** నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు నగరం రామ్మూర్తి నగర్, మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణం నందు నిరుపేద దేవాంగుల కొరకు ప్రముఖ దేవాంగ వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. 9 మంది స్పెషలిస్టు డాక్టర్లచే ఈ మెగా వైదనయ శిబిరంలో పాల్గొని దేవాంగ కుటుంబ సభ్యుల్లో పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మన్యం సతీష్, డాక్టర్ సజ్జ సతీష్‌కుమార్, పిచ్చుక సుధీర్ కుమార్, డాక్టర్ కన్నా ఉదయ లక్ష్మీ, డాక్టర్ పృధ్వి, భక్తవత్సలం, డాక్టర్ పముజుల లక్ష్మణచంద్ర, డాక్టర్ పేరక సుధాకర్‌రావు, డాక్టర్ పేరక ప్రీతం, డాక్టర్ కల్లూరి జగదీష్, డాక్టర్ సజ్జ యశ్వంత్‌లు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ మన్నెం సతీష్, అసోసియేటర్ అధ్యక్షులు సజ్జా వెంకట సురేష్, ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య, కోశాధికారి కొండా మాధవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు అజయ్‌కుమార్, మధిర వెంకటసుబ్బయ్య, సహాయ కార్యదరిశ జక్కల సురేష్, రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యవర్గం, గౌరవ అధ్యక్షులు గౌరవ సలహాదారులు, గౌరవ బత్తిన మోహన్‌రావు, పముజుల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మధిర దయాకర్, కార్యదర్శులు, వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు బైన వీరాస్వామి, మాదన ఉదయ భాస్కర్, కన్నా రవీంద్ర, పడవల శ్రీనివాస్, మక్తాల సునీల్, కార్యవర్గ సభ్యులు ఆశం విజయ సారధి, జక్కుల సునీల్, గౌర బత్తిన శ్రీనివాసులు, పముజుల నాగేశ్వరరావు, లాయర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. వైదనయ సేవలు అందించిన వైద్యులందరికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

## కొత్త వంగల్లు గ్రామంలో మహిళపై దాడి

**కొడవలలూరు జూన్ 30 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, కొత్తవంగల్లు గ్రామంలో ఆదివారం స్థలం నిమిత్తం వివాదం సంఘటనలో చెదమల దివ్య అనే మహిళపై అదే గ్రామం, హరిజనవాడ చెందిన జ్యోతి రమణయ్య, జ్యోతి కరిముల్లా, జ్యోతి మదన్, జ్యోతి ముఖేష్, జ్యోతి హజరత్తయ్య దాడి చేయటం జరిగింది. ఈ సంఘటనలో దివ్య భర్త చెదమల పెంచల బాబు మరియు వారి కుటుంబ సభ్యులకు గాయాలు పాలైనారు. చికిత్స నిమిత్త స్థానికులు వారి ప్రభుత్వ హాస్పెటల్‌కు తరలించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ, మోటార్‌బైకు వ్యక్తికి గాయాలు



సంగం జూన్ 30 ప్రభాతవార్త : సంగం మండలం తరుణవాయి గ్రామం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకున్న సంఘటనలో మోటార్‌బైకు వెళుతున్న వ్యక్తికి గాయాలు అయ్యాయి.ఆయన్ని వెంటనే అంబులెన్స్ లో వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

## ఎన్నికల వ్యయ రికన్సులేషన్ సమావేశం



**నెల్లూరు అర్బన్,జూన్30,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చు చేసిన వ్యయంపై ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ పేర్కొన్నారు.ఆదివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల వ్యయ రికన్సు లేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యయ పరిశీలకులు ప్రసాద్ దత్తాత్రేయ,కాంచన్ రామ్‌మీనా,జ్యోతిమయి బైలంగ్ పాల్గొన్నారు.ఎన్నికల నిబంధనల మేరకు ఫలితాలు వెలువడిన 26వ రోజున ఇటువంటి రికన్సు లేషన్ సమావేశం నిర్వహించి,పోటీచేసిన అభ్యర్థులు చూపిన వ్యయానికి జిల్లా ఎన్నికల వ్యయానికి రికన్సు లేషన్ చేయడం ఎన్నికల బాధ్యతలో భాగమైంది.జిల్లా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ తయారు చేసిన వ్యయ నివేదికలపై ఆయా పార్టీల అభ్యర్థులు ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని జిల్లా వ్యయ పరిశీలకులకు జాయింట కలెక్టర్ సేతు మాధవన్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి విద్యాసాగర్,తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు.

